ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అస్సాం-నాగాలాండ్ సరిహద్దు వెంబడి ముడి చమురు, సహజ వాయువుల అన్వేషణ, ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం, అస్సాం, నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒక త్రైపాక్షిక అవగాహన ఒప్పందం కుదిరింది.
2. ప్రపంచ దేశాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ఘర్షణలు - ఆయా ప్రాంతాల సరిహద్దులను దాటి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు.
3. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు నుండి రెండు రోజుల పాటు స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తారు.
4. ఫిఫా ప్రపంచ కప్ 2026లో భాగంగా నిన్న అజ్టెకా స్టేడియంలో జరిగిన ప్రారంభ మ్యాచ్‌లో మెక్సికో 2-0 గోల్స్ తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది.

---------------------------------

**AMIT SHAH- TRIPARTITIE MOU**

అస్సాం-నాగాలాండ్ సరిహద్దు వెంబడి ముడి చమురు, సహజ వాయువుల అన్వేషణ, ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం, అస్సాం, నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒక త్రైపాక్షిక అవగాహన ఒప్పందం కుదిరింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, నాగాలాండ్ ముఖ్యమంత్రి నెయిఫియు రియోల సమక్షంలో న్యూఢిల్లీలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ఈ సందర్భంగా హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.... దీనిని ఒక చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ఈ ఒప్పందం వల్ల చమురు, సహజ వాయువుల అన్వేషణ అవకాశాలను పెంపొందించడమే కాకుండా, ఖనిజాల తవ్వకానికి సంబంధించిన అవకాశాలను కూడా కల్పిస్తుందని అన్నారు. ఈ నిర్ణయం 'దేశమే ప్రథమం' అనే భావనను, అలాగే సహకార సమాఖ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. చమురు ఒక జాతీయ వనరు అయినందున, దాని అన్వేషణకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ముందుకు సాగడానికి రెండు రాష్ట్రాలు అంగీకరించాయని అమిత్ షా తెలిపారు.

ఈ ఒప్పందం ఈ ప్రాంతంలో చమురు, గ్యాస్ అన్వేషణను గణనీయంగా పెంచుతుందని హోంమంత్రి చెప్పారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో రోజుకు 1,000 నుండి 1,500 బారెల్స్ వరకు ఉన్న చమురు ఉత్పత్తి సామర్థ్యం, ఈ అవగాహన ఒప్పందం ద్వారా పది రెట్లకు పైగా పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**Byte - Amit Shah**

**NSD**

---------------------------

**JAISHANKAR-KULTARANTA TALKS**

ప్రపంచ దేశాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ఘర్షణలు - ఆయా ప్రాంతాల సరిహద్దులను దాటి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని, అలాగే ఎన్నో మార్పులకు కారణమవుతున్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఫిన్‌లాండ్‌లో జరిగిన 'కుల్తారంత టాక్స్' కార్యక్రమంలో సరికొత్త భౌగోళిక రాజకీయ పోటీ అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో మాట్లాడుతూ మంత్రి.... ఈ ఘర్షణల వల్ల కలిగే పరిణామాలను తగ్గించడానికి, దౌత్యపరమైన చర్చలకు అనుకూల పరిస్థితులను సృష్టించడానికి అంతర్జాతీయ సమాజం తన ప్రయత్నాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు. గల్ఫ్ ప్రాంతంతో

భారత్ కు గల సంబంధాల ప్రాధాన్యతకు - పటిష్టమైన ప్రజా సంబంధాలు, ఇంధన సహకారం, పెరుగుతున్న వ్యూహాత్మక, రక్షణ భాగస్వామ్యం పునాది అని జైశంకర్ అన్నారు.

**NSD**

----------------------------

**PREZ- UTTARAKHAND VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి రెండు రోజుల పాటు ఉత్తరాఖండ్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా, డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో జరగనున్న 158వ రెగ్యులర్ కోర్స్, 141వ టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్స్ పాసింగ్ అవుట్ పరేడ్‌ను రాష్ట్రపతి సమీక్షిస్తారు.

**NSD**

----------------------------

**GOYAL- SWITZERLAND VISIT**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు నుండి రెండు రోజుల పాటు స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పార్మెలిన్, ఆర్థిక మంత్రి హెలెన్ బుడ్లిగర్ ఆర్టీడాతో సమావేశమవుతారు. స్విస్ ఔషధ రంగానికి చెందిన ప్రముఖ ప్రతినిధులతో కూడా గోయల్ ముచ్చటిస్తారు.

ఈ పర్యటన భారత్-స్విట్జర్లాండ్ ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని, అలాగే భారత్ - యూరోపియన్ స్వేచ్ఛ వాణిజ్యం, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అమలుపై చర్చలను సులభతరం చేస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పర్యటనలో భాగంగా, ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను విస్తరించడానికి గల అవకాశాలపై చర్చించడానికి, ఆర్థిక

సహకారం కోసం కొత్త మార్గాలను అన్వేషించడానికి జూరిచ్‌లోని స్విస్ కంపెనీలు, పెట్టుబడిదారులతో కూడా మంత్రి సమావేశమవుతారు.

**NSD**

**---------------------------**

**REV NITI AAYOG - BRIEFING**

నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం నిన్న న్యూఢిల్లీలో జరిగిందని, ఇందులో మొత్తం 28 రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారని నీతి ఆయోగ్ వైస్ ఛైర్‌పర్సన్ అశోక్ కుమార్ లాహిరి తెలిపారు. గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ సమావేశంలో ముఖ్యమంత్రులు వ్యక్తపరిచిన వినూత్న ఆలోచనలు, వారి రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల ద్వారా నీతి ఆయోగ్ ఎంతో లబ్ధి పొందిందని అన్నారు.

**వికసిత్ భారత్ 2047 కోసం సమగ్ర మానవాభివృద్ధి"** అనేది ఈ సమావేశం ఇతివృత్తంగా ఉంది. ఇది విద్య, ఆరోగ్యం, ఉపాధితో సహా అన్ని రంగాలను అభివృద్ధి పరుస్తుందని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ ఆసియా సంక్షోభం విషయంలో భారత్ తన పాత్రను సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని చెప్పారు. పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, భారతదేశం తన వృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. మానవ వనరుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన చెప్పారు. సౌర, అణు ఇంధన విస్తరణకు ప్రాధాన్యత ఇస్తూనే, ఇంధన భద్రతపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగిందని ఆయన తెలిపారు.

**Byte- Ashok Kumar Lahiri**

**NSD**

**---------------------------**

## PRADHAN-STUDENTS MEET

న్యూఢిల్లీలో జరిగిన 'యువ సంగం' ఆరవ విడత కార్యక్రమంలో భాగంగా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన విద్యార్థి ప్రతినిధులతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రధాన్ మాట్లాడుతూ... యువత పాఠ్యపుస్తకాలు, తరగతి గదులకు అతీతంగా భారతదేశాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోవడానికి, దేశ సాంస్కృతిక వైవిధ్యం, అభివృద్ధి కార్యక్రమాలు, జాతీయ ప్రాధాన్యతలపై అవగాహన పెంచుకోవడానికి యువ సంగం దోహదపడుతుందని అన్నారు. వివిధ రాష్ట్రాల యువకుల మధ్య జరిగే ఇటువంటి పరస్పర చర్చలు **'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్'** స్ఫూర్తిని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

దేశాభివృద్ధిలో యువత పాత్రను ప్రముఖంగా ప్రస్తావించిన మంత్రి, **జాతీయ విద్యా విధానం 2020** కింద కల్పించబడిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పొందిన అవగాహనను ఆచరణలో పెట్టి, సమాజానికి, దేశ నిర్మాణానికి సానుకూల సహకారం అందించాలని ఆయన ప్రతినిధులను కోరారు.

**NSD**

**----------------------------**

## PM G7 VISIT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 14 నుండి 18 వరకు ఫ్రాన్స్, స్లొవేకియా దేశాలలో పర్యటిస్తారు. న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సిబి జార్జ్, అదనపు కార్యదర్శి పియూష్ శ్రీవాస్తవ ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు ఈనెల 15 నుండి 17 వరకు ఎవియాన్‌లో జరిగే 52వ జీ7 సదస్సులో ప్రధానమంత్రి పాల్గొంటారు. జీ7 సదస్సులలో భారతదేశం పాల్గొనడం ఇది 13వ సారి కాగా, నరేంద్రమోదీ వరుసగా ఏడవసారి ఈ సదస్సుకు హాజరవుతున్నారు.

**NSD**

---------------------------

**FIFA WORLD CUP**

నిన్న రాత్రి మెక్సికో సిటీలో ఫిఫా ప్రపంచ కప్ 2026 ఘనంగా ప్రారంభమైంది. అజ్టెకా స్టేడియంలో జరిగిన ప్రారంభ మ్యాచ్‌లో మెక్సికో 2-0 గోల్స్ తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. మ్యాచ్ ప్రారంభమైన 9వ నిమిషంలోనే జూలియన్ క్వినోనెస్ - మెక్సికో తరఫున మొదటి గోల్ చేసి, 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత 67వ నిమిషంలో రౌల్ జిమెనెజ్ మరో గోల్ చేయడంతో మెక్సికో 2-0తో నిలిచింది.

**NSD**

---------------------------

**PARAS** **EP-I**
**11.06.2026**

**AMIT SHAH- TRIPARTITIE MOU**

A tripartite Memorandum of Understanding (MoU) was signed between the Centre and the Governments of Assam and Nagaland for exploration and production of crude oil and natural gas along the Assam-Nagaland border. The MoU was signed in New Delhi in the presence of Union Home Minister Amit Shah, Assam Chief Minister Himanta Biswa Sarma and Nagaland Chief Minister Neiphiu Rio. Speaking on the occasion, Mr. Shah termed it a historic moment as this initiative will enhance the prospects of oil and natural gas exploration and also opens up possibilities for mineral mining as well. He said, the decision reflects the spirit of Nation First and cooperative federalism. He noted that both states agreed to move forward in the national interest, ensuring that oil exploration is not hindered as it is a national resource. The Home Minister said, the agreement will significantly boost oil and gas exploration in the region. He added that oil extraction capacity in the region which is currently ranging from one thousand to one thousand five hundred barrels per day is expected to go up to more than tenfold through this MoU. Mr Shah

informed that a single field alone holds the potential for recoveries exceeding 15 thousand crore rupees.

**( Byte- Amit Shah)**

Mr. Shah said, the agreement will not only strengthen energy security but also reduce India's dependence on foreign imports. He expressed confidence that the development of natural resources in the Northeast will accelerate economic growth in both Assam and Nagaland. The Home Minister also credited Prime Minister Narendra Modi for prioritizing the development of the Northeast. He said, multiple peace agreements in recent years have led to an 80 percent reduction in violence and improved conditions for investment and infrastructure growth.

**( Byte- Amit Shah)**

**<><>ISHANI/ANAND/2008HRS**

**PARAS EP-I 11.06.2026**

**REV NITI AAYOG - BRIEFING**

NITI Aayog Vice Chairperson Ashok Kumar Lahiri said that 11th Governing Council Meeting of NITI Aayog was held at Rashtrapati Bhavan in New Delhi today in which Chief Ministers of all the 28 States participated. Briefing media after the conclusion of the Governing Council meeting, Mr Lahiri said that during the meeting, NITI Aayog benefitted from the insightful comments of the Chief Ministers and the worked done in their States. Mr Lahiri informed that Prime Minister Narendra Modi spoke at length during the meeting. He said, topic of the meeting was -Inclusive Human Development for Viksit Bharat @2047 and it covers all aspects of life including education, health and employment. Mr Lahiri emphasised that a well educated and skilled population is the key to success.

**( Byte- Ashok Kumar Lahiri)**

In reply to a question on West Asia crisis, Mr Lahiri said that India is playing its role and Ministry of External Affairs is discharging its role in this situation.**He said, India continues to advance confidently on its growth trajectory even as tensions in West Asia raise global concerns**. He emphasised to keep doing work towards the development of human capital. He said, a lot of discussion took place on energy **security while laying emphasis on expansion of solar and nuclear energy**.

NITI Aayog Member Rajiv Gauba also informed that the issue of urbanisation and the need to have planned urbanisation also came up for

discussion in the meeting. He said, NITI Aayog has been working with the Ministries to prepare an agenda for transforming urban governance.

**( Byte- Rajiv Gauba)**

**NITI Aayog Member Prof K V Raju informed that during the meeting, Prime Minister Narendra Modi urged all the Chief Ministers to develop GDP estimation at district level.**

<><> Akshit/ Anand 2054

**S N DAS::SUSHMA NP-I**
**11.06.2026**
**PRADHAN-STUDENTS MEET**

Union Education Minister Dharmendra Pradhan today interacted with student representatives from Chhattisgarh under the sixth phase of Yuva Sangam in New Delhi. Addressing the event, Mr Pradhan said that Yuva Sangam enabled young people to experience India beyond textbooks and classrooms and gain a deeper understanding of the country's cultural diversity, development initiatives and national priorities. He noted that interactions among youth from different States strengthened the spirit of Ek Bharat Shreshtha Bharat. Mr Pradhan highlighted the role of youth in India's development and urged them to take advantage of the opportunities created under the National Education Policy 2020. The Minister also encouraged the delegates to apply the insights gained through the programme and contribute positively to society and nation-building.

Addressing the student delegates, Secretary in the Department of Higher Education, Dr Vineet Joshi noted that journeys such as Yuva Sangam helped participants develop adaptability, teamwork and other essential life skills that extended beyond formal education. He emphasised that such exchanges strengthen national integration and deepen appreciation for India’s rich diversity.

**<><>SAUMYA/AKSHIT/2220 HRS**

**SHUKLA MP-I 12.06.2026**
**GOYAL- SWITZERLAND VISIT**

Commerce and Industry Minister Piyush Goyal will be on a two day visit to Switzerland, starting today. During the visit, the Minister will meet President of Switzerland, Guy Parmelin and State Secretary for Economic

Affairs of Switzerland, Helene Budliger Artieda. Mr Goyal will also interact with leading representatives of the Swiss pharmaceutical industry. Ministry of Commerce and Industry said that the visit will strengthen the India-Switzerland economic partnership and facilitate discussions on implementation of the India- European Free Trade Association (EFTA) Trade and Economic Partnership Agreement. Discussions will also focus on addressing operational issues arising from the Agreement, and enhancing bilateral trade, investment and institutional cooperation.

On the sidelines of the visit, the Minister will also engage with Swiss companies and investors in Zurich to discuss opportunities for expanding bilateral trade and investment and to explore avenues for deeper economic collaboration.

**CB/ARZOO/0437**

**SHUKLA MP-I 12-06-2026**

**PREZ- UTTARAKHAND VISIT**

President Droupadi Murmu will be on a two-day visit to Uttarakhand beginning today. During the visit, the President will review the passing out parade of 158th Regular Course and 141st Technical Graduate Course at the Indian Military Academy, Dehradun.

**CB/SAKLEN/0434**

**SHUKLA 12.06.2026**

**JAISHANKAR-KULTARANTA TALKS**

External Affairs Minister Dr S Jaishankar has expressed concern that ongoing conflicts are imposing costs and triggering changes far beyond the regions. The Minister said this while participating in a discussion with his Finnish counterpart Elina Valtonen and Assistant Foreign Minister of UAE Lana Nusseibeh on Emerging Powers and the New Geopolitical Competition at the Kultaranta Talks in Finland. Dr Jaishankar also stressed the need for the international community to continue efforts to mitigate their consequences and create conditions for diplomacy. He emphasized the importance of de-risking and diversifying supply chains, building greater resilience and redundancy in an increasingly volatile world. He further reiterated that India's energy choices are guided by national interest, with purchases based on considerations of affordability and availability.

The Minister highlighted the centrality of India's relations with the Gulf region, underpinned by strong people-to-people ties, energy cooperation, and growing strategic and defence partnership. Dr Jaishankar observed that the character of warfare is evolving rapidly, with new technologies, weapons and tactics coexisting with traditional forms of conflict, opening fresh avenues for India-EU defence and strategic cooperation. He further noted that India and the Eurpean Union have, this year alone, concluded negotiations on the Free Trade Agreement, signed the Strategic and Defence Partnership, and Comprehensive Mobility Cooperation Framework, reflecting the growing depth of the relationship.
The External Affairs Minister and Finland President Alexander Stubb exchanged views on the evolving geopolitical situation and underscored the importance of diplomacy in navigating an increasingly uncertain global environment. They met on the sidelines of the Kultaranta Talks in Finland. In a social media post, the Minister said that India and Finland remain committed to advancing the Strategic Partnership in Digitalization and Sustainability, while strengthening coordination in multilateral fora on issues of shared interest. On the sidelines of the talk, Dr Jaishankar also met assistant Foreign Minister of UAE Lana Nusseibeh. They took stock of the advancements in the Comprehensive Strategic Partnership between India and UAE. They also exchanged notes on regional issues of mutual interest.

**CB/SUPARNA/RISHU/0408**

**SHUKLA MP-II**
**12.06.2026**
**FIFA WORLD CUP**

The FIFA World Cup 2026 kicked off in Mexico City after a grand opening ceremony last night. Co-host Mexico defeated South Africa by 2-0 in the inaugural match at the Azteca stadium. Julian Quinones scored Mexico's opening goal on the ninth minute to give the hosts a 1-0 lead. Later, Raul Jimenez scored in the 67th minute, making it 2-0 for Mexico. Three players were shown red cards, bringing Mexico down to 10 players and South Africa to 9 on the pitch. Sithole and Zwane given straight red cards for South Africa before Mexico's Montes dismissed. Group A Clash marks beginning of the biggest world cup of the history, featuring 48 teams and 104 matches across Canada, Mexico and United States.

Earlier, the grand opening ceremony was a celebration of global music and culture, headlined by Shakira and Burna Boy, who performed Dai-Dai, the official song of the tournament. The festivities also showcased Mexican music royalty, with performances by Alejandro Fernández, Lila Downs, Belinda and others, setting the tone for a month-long football carnival.

**CB/NET/TV/0352**